ఐలమ్మకు ఘన నివాళి..

తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ) 40వ వర్ధంతి సందర్భంగా పలువురు నాయకులు ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆనాటి దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం మరిచిపోలేనిదని, ఆమెను స్ఫూర్తిగా తీసుకుని, మహిళలు ముందుకు సాగాలని ఈ సందర్భంగా పలువురు వక్తలు పేర్కొన్నారు. భూమి, భుక్తి కోసం.. వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం ఆమె ధైర్యంగా పోరాడారని, ఆమె నేటి యువతకు ఆదర్శ ప్రాయమని కొనియాడారు.



వైరా: చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సత్తుపల్లిలో..

సత్తుపల్లిరూరల్: ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయిదయానంద్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లిలో..

పెనుబల్లి: ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు, రజక సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు పంతంగి వెంకటేశ్వరరావు, రేగళ్ల వెంకటేశ్వరరావు, దేవరకొండ వెంకట్రావు, మల్లెల శ్రీనివాసరావు, పుల్లారావు, గోదా చెన్నారావు, శివ, ఎస్‌కే అబ్దుల్లా, రాములునాయక్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

తల్లాడలో..

తల్లాడ: మండలంలో నిర్వహించిన ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఎంపీడీఓ సురేశ్‌బాబు, ఈజీఎస్ ఏపీఓ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

వైరాలో..

వైరా: వర్ధంతి కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు, జిల్లా నాయకుడు చింతనిప్పు చలపతిరావు, సుంకర సుధాకర్, సాంబశివరావు, మోహన్‌రావు, కె.సుధాకర్, మల్లికాంబ, ప్రసాద్‌రావు, రామారావు, మధు, నాగేశ్వరరావు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండలో..

ముదిగొండ: వర్ధంతి కార్యక్రమాల్లో తహసీల్దార్ సునీతఎల్జిబెత్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు, రజకులు పాల్గొన్నారు.



సత్తుపల్లిరూరల్: ఐలమ్మ విగ్రహం వద్ద ప్రసంగిస్తున్న బీసీ సంఘం నాయకుడు శ్రీనివాస్



కొణిజర్ల: నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఎర్రుపాలెంలో..

ఎర్రుపాలెం: వర్ధంతి కార్యక్రమాల్లో మద్దాల ప్రభాకర్, దివ్వెల వీరయ్య, గామాసు జోగయ్య, షేక్ నాగుల్‌మీరా, నాగులవంచ వెంకటరామయ్య, కుర్రా వెంకటరామయ్య, రాములు, ఆశీర్వాదం, జనార్దన్‌రెడ్డి, రామకృష్ణ, బాబురెడ్డి, నాగేశ్వరరావు, నర్సింహారావు, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

మధిరలో..

మధిర: వర్ధంతి కార్యక్రమంలో మడుపల్లి గోపాల్‌రావు, శీలం నర్సింహారావు, పడకంటి మురళి, తెలప్రోలు రాధాకృష్ణ, పెంటి వెంకటరావు, నోముల మల్లాచారి, తలుపుల సాంబయ్య, అనుముల భాస్కర్‌రావు, సుకూర్, పంతంగి నాగయ్య, తలుపుల వెంకటేశ్వర్లు, వేల్పుల బుజ్జి, కొత్తపల్లి నర్సింహారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్లలో

కొణిజర్ల: సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రం, తణికెళ్ల గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఎం నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, కనగంటి మునయ్య, మాచర్ల వెంకటి, కొత్తపల్లి సరిత, కొత్తపల్లి నాగేశ్వరరావు, కృష్ణ, శ్రీను, ఉదయ్, సుంకర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పెనుబల్లి: వీఎం బంజరలో..



తల్లాడ: ఎంపీడీఓ కార్యాలయంలో..



ముదిగొండ: జీపీ కార్యాలయం వద్ద..



ఎర్రుపాలెం: నివాళులర్పిస్తున్న నాయకులు



మధిర: మాట్లాడుతున్న గోపాల్‌రావు

క్లుప్తంగా

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రిజ్ వితరణ



ఫ్రిజ్ అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరా: వైరాలోని పాత కేవీసీఎం డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఎంజేపీటీబీసీ గురుకుల పాఠశాలకు బుధవారం వైరా లయన్స్‌క్లబ్ సభ్యులు డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు, వరలక్ష్మి దంపతుల కుమారుడు అజయ్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని ఫ్రిజ్‌ను వితరణగా అందజేశారు. ప్రిన్సిపాల్ రాధిక మౌలిక వసతుల కోసం తహసీల్దార్ శ్రీనివాస్ ద్వారా లయన్స్‌క్లబ్ ప్రతినిధులను సంప్రదించగా వారు ఫ్రిజ్ అందజేశారు. కార్యక్రమంలో పీడీజీ డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్, డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు, ఉపేందర్, బుచ్చి రామారావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, శ్రీకాంత్, కిషన్‌రాయ్, రామకృష్ణ, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

కోమట్లగూడెంలో సేల్ పాయింట్



సేల్ పాయింట్‌ను ప్రారంభిస్తున్న సీఐ తిరుపతిరెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు

కారేపల్లి: కారేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని కోమట్లగూడెం (గాంధీనగర్)లో సేల్ పాయింట్‌ను సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. రైతులకు యూరియా ఇబ్బందులను తొలగించేందుకు కోమట్లగూడెంలో సేల్ పాయింట్‌ను ప్రారంభించినట్లు సొసైటీ చైర్మన్ పేర్కొన్నారు. మండలంలోని రైతులు ఈ సేల్ పాయింట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూరియా డిమాండ్‌ను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని, రైతులు యూరియా విక్రయ కేంద్రాల వద్ద సమన్వయం పాటించి, సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ బి.గోపి, ఏఓ అశోక్‌కుమార్, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోతు హీరాలాల్, మర్సకట్ల రోశయ్య, కొత్తూరు రామారావు, దేగల ఉపేందర్, సీఈఓ బొల్లు హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి



కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

చింతకాని: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ప్రొద్దుటూరులో కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు బుధవారం వ్యాసరచన, వక్తృత్వ, పద్య పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుతూ లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజియా, లత, హరిప్రసాద్, ఖాజా, శ్రీనివాసరావు, రత్నప్రసాద్, ధర్మరాజు, రత్నాకర్, సత్యావతి, రత్నబాయి, మృదుబాషిణి, రమణ తదితరులు పాల్గొన్నారు.

వైరా ప్రత్యేకాధికారిగా నళినీపద్మావతి



వైరా: మండల ప్రత్యేకాధికారిగా మెప్మా పీడీ జి.నళినీపద్మావతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు మండల ప్రత్యేకాధికారిగా పనిచేసిన కస్తాల సత్యనారాయణ గత నెల 31న ఉద్యోగ విరమణ చేయడంతో ఆయన స్థానంలో నళినీపద్మావతిని నియమించారు.

మృతికి నివాళి

చింతకాని: మండలంలోని కొదుమూరు సీపీఐ నాయకుడు శీలం రాధాకృష్ణ (39) మృతి చెందటంతో బుధవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు నివాళులర్పించారు. ఆయనతోపాటు జమ్ముల జితేందర్‌రెడ్డి, రవి, గోపాలరావు, సీతయ్య, సుజాత, కృష్ణ, వీరబాబు, హేమ, నీరుడు గోవిందరావు, చిట్టిమోదు కొండల్‌రావు, శీలం ఉపేందర్, సన్నగుంట్ల వెంకటేశ్వర్లు, నివాళులర్పించారు.

గుంతలు పూడ్చాలని నిరసన



నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

కారేపల్లి: ఇల్లందు – ఖమ్మం ప్రధాన రహదారిలో మండలంలోని కొమ్ముగూడెం నుంచి గాంధీనగర్ వరకు మోకాళ్లలోతులో గుంతలు ఏర్పడ్డాయని, వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, వెంటనే గుంతలు పూడ్చాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కె.నరేందర్ మాట్లాడుతూ.. రహదారి నిత్యం రద్దీగా ఉంటుందని, గుంతలు ఏర్పడినా పట్టించుకునేవారే కరువయ్యారని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే సైతం ఇదే మార్గంలో పలుమార్లు ప్రయాణిస్తుంటారని, అయినా.. అధికారులతో మాట్లాడి గుంతలు పూడ్చాలన్నా ఆలోచన చేయకపోవటం బాధాకరమన్నారు. కార్యక్రమంలో వజ్జా రామారావు, కేసగాని ఉపేందర్, రామ్మూర్తి, ఈసాల పగడయ్య, ఎజ్జు రత్నం, రాగూరి రమేశ్, ఎండీ ఇస్మాయిల్, కె.నీలిమ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో తనిఖీ



పేషంట్‌తో మాట్లాడుతున్న డీఐఓ చందూనాయక్

ముదిగొండ: మండలంలోని కమలాపురం ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్, వల్లభిలోని పీహెచ్‌సీల్లో డీఐఓ చందునాయక్ బుధవారం తనిఖీ చేశారు. ఫార్మసీ, వ్యాక్సిన్ ల్యాబ్‌లను ఆయన పరిశీలించారు. జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో కేసులను పర్యవేక్షించాలని, జ్వరం తగ్గేవరకు చికిత్స అందించాలని వైద్యాధికారి ధర్మేందర్‌కు సూచించారు. కాన్పుల సంఖ్య పెంచాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని చెప్పారు.

కార్మికుల సేవలు అభినందనీయం



పారిశుద్ధ్య కార్మికులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి తదితరులు

సత్తుపల్లిటౌన్: అంకితభావంతో పనిచేస్తూ సత్తుపల్లి మున్సిపాలిటీని పరిశుభ్రతలో ముందుంచడంలో పారిశుద్ధ్య కార్మికులు శ్రమిస్తున్నారని, వారి సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే మట్టా రాగమయిదయానంద్ అన్నారు. 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ముగిసిన సందర్భంగా ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులను బుధవారం సత్తుపల్లి మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సెంటర్ డివైడర్‌పై పిచ్చిమొక్కల తొలగింపు, మొక్కలు నాటడం వేగవంతం చేయాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో త్వరితగతిన స్పందించటంతో పాటు కార్మికుల కష్ట సుఖాలు తెలుసుకుంటూ వారి సంక్షేమంపై కమిషనర్ తీసుకుంటున్న చర్యలను అభినందిస్తున్నామన్నారు. కార్మికులకు ఏ కష్టమొచ్చినా పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహ, ఏఈ సురేశ్, మేనేజర్ మైసా శ్రీనివాస్, గాదె చెన్నారావు, దోమ ఆనంద్‌బాబు, ఎండీ కమల్‌పాషా, చల్లగుండ్ల కృష్ణయ్య, యూనిస్ పాల్గొన్నారు.

బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలి

చింతకాని: మండలంలోని ప్రొద్దుటూరు గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ బషీరుద్దీన్ డిమాండ్ చేశారు. ఖమ్మం ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రాన్ని అందజేశాక.. బషీరుద్దీన్ మాట్లాడారు. ప్రొద్దుటూరు గ్రామానికి గతంలో ఉన్న బస్సు సర్వీస్‌ను రద్దు చేయటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో గడ్డం విజయ్, బొడ్డు మధు, మద్దినేని బస్వయ్య, పులి యజ్ఞనారాయణ, జమ్ముల దామోదర్‌రెడ్డి, కొప్పుల వీరయ్య, తాళ్లూరి వెంకటేశ్వర్లు, తాళ్లూరి రమేశ్, పొనుకుల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



డీఎంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నీరు విడుదల చేయాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

కొణిజర్ల: తనికెళ్ల శివారు నుంచి వెళ్తున్న బోనకల్ బ్రాంచ్ కాల్వ ద్వారా పారుతున్న నీరు తూములకు ఎక్కడం లేదని, 15 రోజులుగా నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే తూములకు సరిపడా నీరు విడుదల చేయించాలని కోరుతూ భారతీయ కిసాన్ సంఘ్ కొణిజర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులు బుధవారం జలవనరుల శాఖ ఎస్ఈకి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సంఘ్ అధ్యక్షుడు బండారు సత్యనారాయణ, కె.శ్రీను, టి.కృష్ణయ్య పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమానికే వినియోగించాలి

ముదిగొండ: కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి, వారి స్థితిగతులను రోజురోజుకూ దిగజార్చుతోందని బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దాం శ్రీనివాసరావు ఆరోపించారు. ముదిగొండలోని మచ్చా వీరయ్య భవనంలో నారోజు ఈశ్వరాచారి అధ్యక్షతన జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో 20 వేల కోట్ల మంది ప్రజల ఆకలితో దుర్భర పరిస్థితిని అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడిగా చెరుకుపల్లి వీరబాబు, కార్మిదర్శిగా నారోజు బ్రహ్మాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో దోనోజు లక్ష్మణాచారి, కల్యాణ్, వెంకటేశ్వర్లు, ఇరుకు నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

విలేకరికి నివాళులు

కల్లూరురూరల్: మండలంలో రిపోర్టరుగా పని చేస్తూ గుండెపోటుతో మరణించిన లింగాల గ్రామానికి చెందిన వేము మోహన్‌బాబుకు బుధవారం పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో కట్టా అజయ్‌కుమార్, లక్కినేని రఘు, డీటీ బాబ్జిప్రసాద్, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు బాగం ప్రభాకర్, ఏనుగు సత్యంబాబు, లక్కినేని కృష్ణ, తక్కెలపల్లి ప్రసాద్, బైర్ల కాంతారావు, ఆలకుంట నర్సింహారావు, టీఆర్ఎస్ నాయకుడు మేకల కృష్ణ పలువురు విలేకరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

పెనుబల్లి: ఇటీవల జిల్లాస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న వీఎం బంజరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎస్.సత్యనారాయణను బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పట్టుదల, ప్రణాళికాబద్ధమైన నిర్వహణ, క్రమశిక్షణ, ఉపాధ్యాయుల ఐక్యతతోనే అవార్డు సాధించారని ఉపాధ్యాయులు తెలిపారు.

అన్నదానం

తల్లాడ: లయన్స్‌క్లబ్ సభ్యులు సింగిరికొండ సతీశ్ కుమార్తె సహస్ర పుట్టిన రోజు సందర్భగా బుధవారం పలువురు పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వర్‌రావు, జోన్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు, లయన్స్‌క్లబ్ సభ్యులు శీలం వెంకట్‌రెడ్డి, కటికి వెంకటేశ్వర్లు, యాచవరపు వెంకట్‌రెడ్డి, వెచ్చా సుధాకర్ పాల్గొన్నారు.

మేడేపల్లి పంచాయతీ కార్యదర్శి బదిలీ

ముదిగొండ: మండలంలోని మేడేపల్లిలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగడం లేదని గ్రామస్తులు నిరసన వ్యక్తం చేస్తూ పంచాయతీ కార్యాలయం గేటు ఎదుట, వరండాలో సోమవారం చెత్త వేసి నిరసన తెలిపిన విషయం విదితమే. పారిశుద్ధ్య పనుల నిర్వహణ సక్రమంగా చేపట్టకపోవడంతో మేడేపల్లి పంచాయతీ కార్యదర్శి పి.రమ్యను మల్లారం గ్రామ పంచాయతీకి బదిలీ చేస్తూ అదనపు కలెక్టర్ పి.శ్రీజ ఉత్తర్వులు జారీ చేశారు. మల్లారం పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావును మేడేపల్లికి బదిలీ చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించడంలో నిర్లక్ష్యం వహించిన మేడేపల్లి ప్రత్యేకాధికారిగా ఉన్న ఎంపీడీఓ శ్రీధర్‌స్వామికి అదనపు కలెక్టర్ షోకాజ్ నోటీస్ జారీ చేశారు. మూడు రోజుల్లో వివరణతో నివేదిక అందజేయాలని పేర్కొన్నారు.

కాల్వకు మరమ్మతులు

తల్లాడ: మండలంలో రామచంద్రాపురం గ్రామంలో బుధవారం అస్తవ్యస్తంగా ఉన్న ఎన్ఎస్‌పీ మేజర్ కాల్వకు బిల్లుపాడు గ్రామ కాంగ్రెస్ నాయకుడు జక్కంపూడి కిశోర్ మరమ్మతులు చేయించారు. కాల్వలో పూడిక పేరుకుపోయి గడ్డి పెరగటంతో నీరు సరిగ్గా పారడం లేదు. విషయం తెలుసుకున్న కిశోర్.. జేసీబీ సాయంతో పూడిక తీయించారు. తోట రామారావు, నున్నా వెంకటేశ్వర్లు, తోట బాబు, రమేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి



సదస్సులో మాట్లాడుతున్న సీఐ తిరుపతిరెడ్డి

కారేపల్లి: విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోగలరని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రేలకాయలపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో సైబర్ నేరాలు, బాలల రక్షణ, పోక్సో చట్టం, ఈవ్‌టీజింగ్ వంటి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీలేదన్నారు. ఉన్నత స్థానాలకు చేరుకొని తల్లిదండ్రులు, చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సైబర్ క్రైమ్ బాధితులుగా మారవద్దని, ఎప్పుడూ సానుకూల దృక్పథంతో మెలగాలని సీఐ సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ బైరు గోపి, ప్రిన్సిపాల్ ప్రశాంత్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ హరీశ్‌కుమార్, ఉపాధ్యాయులు రాజిత్‌కుమార్, సౌరభ్, సెంథిల్‌నాథన్, భాగ్యశ్రీ, అజయ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తొలి విడుత బిల్లులు రాక అవస్థలు

కల్లూరురూరల్: ఇందిరమ్మ పక్కా గృహాల బిల్లుల మంజూరులో తీవ్రజాప్యం జరగటం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించిన తర్వాత బేస్‌మెంట్ స్థాయికి వచ్చాక ప్రభుత్వం రూ.లక్ష అందజేయాల్సి ఉంది. కానీ, బేస్‌మెంట్ నిర్మించి రెండు నెలలు కావొస్తున్నప్పటికీ ఇంత వరకు బిల్లులు మంజూరు కాకపోవటంతో లబ్ధిదారులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం కొందరు లబ్ధిదారులు ఎంపీడీఓ చంద్రశేఖర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మొదటి విడత బిల్లు వస్తుందనే ఉద్దేశంతో అప్పులు తెచ్చి నిర్మాణాలు చేపట్టామని, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది ధ్రువీకరించినప్పటికీ తమ బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదని వాపోయారు. మండలంలో అనేక గ్రామాల్లో అదే పరిస్థితి నెలకొందని, కొందరికి బిల్లులు ఖాతాల్లో జమ అయ్యాయని, మరికొందరికి కాలేదని తెలిపారు. బిల్లులు ఎందుకు మంజూరు కాలేదని ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులను అడుగగా.. ఆధార్‌కార్డుల్లో తప్పులు ఉన్నాయేమో సరిచేసుకోవాలని చెబుతున్నారని, అన్నీ సక్రమంగా ఉన్నప్పటికీ బిల్లులు రావడం లేదని లబ్ధిదారులు పేర్కొన్నారు. వెంటనే ఇందిరమ్మ గృహాల మొదటి విడత బిల్లులు మంజూరు చేయాలని కోరారు.



ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న లబ్ధిదారులు

‘పెన్షనర్ల కోసం ఆందోళన తప్పదు’



దాతను సత్కరిస్తున్న ఏసీపీ రెహమాన్

వైరా: రిటైర్డు ఉద్యోగుల ప్రయోజనాల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తున్నందున రిటైర్డు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన తప్పదని సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్‌బాబు హెచ్చరించారు. బుధవారం వైరాలోని దత్తసాయి కల్యాణ మండపంలో వైరా డివిజన్ స్థాయి సంఘం సమావేశం పైడిపల్లి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించగా.. శరత్‌బాబు పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆరాటపడుతున్నాయని, పెన్షనర్లందరూ ఒక్కతాటిపైకి వచ్చి సమస్యలపై గళమెత్తాలని పిలుపునిచ్చారు. తొలుత వైరాలో ఆధునికీకరించిన పెన్షనర్ల సంఘం భవనాన్ని ఆయన వైరా ఏసీపీ ఎంఏ రెహమాన్‌తో కలిసి ప్రారంభించారు. దాతలను సత్కరించారు. కార్యక్రమంలో ఎం.సుబ్బయ్య, తాళ్లూరి వేణు, కల్యాణం కృష్ణయ్య, కొల్లి దుర్గ, జగన్నాథరావు, ఝాన్సీ, రమణమ్మ, టీపీ కృష్ణయ్య, సూరి, పెంటయ్య, వాసుదాసు సుబ్బయ్య, చల్లా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వెంకిట్యాతండాలో సీసీ కెమెరాల ఏర్పాటు

కారేపల్లి: మండలంలోని వెంకిట్యాతండాలో లోహితశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు బుధవారం ఏర్పాటు చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బాణోతు బాలునాయక్ వీటి ఏర్పాటుకు రూ.20 వేలు వెచ్చించారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భూక్యా రాంసింగ్, బాణోతు సేట్రామ్, భూక్యా భావ్‌సింగ్, గుగులోతు బాలాజీ, భూక్యా బిచ్చు, బాణోతు ప్రేమ్‌కుమార్, అంగోతు శివ, ఇంద్రజిత్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం